# అక్ష్యదాన

సేఠ్ మంచాలాల్ ఆఊళ్లో ఒకే ఒక లక్షాధికారి. గొప్ప వ్యాపారస్థుడు. తలనెరిసిన ఘటికుడు! ఒకసారి అతడు తన ఆఫీసులో కూర్చుని ఉండగా ఒక యువకుడు వచ్చాడు. ఏవేవో విషయాలు వ్యాపారరీత్యా అడిగి, చాలసేపు మాట్లాడి ఒకపుస్తకంలో వ్రాసుకొని ఆ యువకుడు చక్కా పోయాడు...

మర్నాడు సాయంకాలం సేఠ్ గారు ఆఫీసునుండి షికారు బయల్దేర బోతూవుండగా, నిన్నటి యువకుడే మళ్లీవచ్చాడు. అతని చేతిలో ఒక పటంకూడా ఉంది. నిన్ననే ఆ యువకుడు సేఠ్ గారికి చాల చీకాకు కల్గించిఉన్నాడు. తిరిగి ఇవ్వేళా శనిలా పట్టుకొన్నాడని మంచాలాల్ జీ తప్పించుకో బోయారు, కాని యువకుడు వదిలి పెట్టలేదు. "నేనొక చిత్రకారుణ్ని. నిన్న మీ ఆఫీసుకువచ్చి అడిగినది వ్యాపారవిషయాలే అయినా, వ్రాసుకొన్నది మీ రూపాన్ని. చూస్తారా?" అంటూ చేతిలోని పటం చూపించాడు. ఆశ్చర్యం! అచ్చుగుద్దినట్లు సేఠ్ జీ ఆపటంలో కన్పించుతున్నారు. ఆఫీసులోనివారంతాకూడా వింతపడి ఆ యువకుని కళానైపుణ్యానికి మెచ్చుకోసాగారు. కాని సేఠ్ జీ వక్రపుచూపులు గమనించి, ఎవరికి వారు చల్లగా జారుకొన్నారు. అప్పుడు మంచాలాల్ "ఇంతకీ ఏమంటావ్?" అనడిగాడా యువకుణ్ని.

చిరునవ్వుతో, వినయంగా "నాకో అయిదువందలు అవసరం! మీరా చిత్రపటాన్ని పుచ్చుకొని సంతోషంతో నా అవసరం తీరిస్తే, ఎంతో ఆనందిస్తాను." అన్నాడా యువకుడు.

"ఏమిటీ? అయిదువందలా? ఇందులో నారూపురేఖలు నాశనమైనాయి. ఇంతకన్నా అద్భుతమైన ఆయిల్ పెయింటింగులు యిచ్చిన పెద్దపెద్ద కళాకారులకే నేనెప్పుడూ అంత ఖరీదు ఇవ్వలేదే!" అన్నాడు సేఠ్.

"కళకు ఖరీదు లేదంటోయ్!" అన్నాడు యువకుడు.

సేఠ్ ముఖం చిట్లించుకొని, "అయినా, నేనేం కోరనేలేదు. నీకునీవే ఈ పని చేసుకొచ్చావు. పోతే, నారూపమూ చెడగొట్టావ్. ఏదో కుర్రాడివి. చురుకైనవాడివి. కావాలంటే ఓ పది రూపాయలు సాయం చేయగలను. ఏం?" అన్నాడు.

మనస్సులో సేఠ్ సంతృప్తి పడినా లోభిమై నాటకమాడుతున్నాడని చిత్రకారుడు విశ్వం గ్రహించకపోలేదు. అమాయకుడు కనుక సేఠ్ మాటలకు బాధపడి "నాక క్కర్లేదు. ఈ పటంకూడా మీ వద్దనే ఉంచుకోండి. అదే పదివేలు నాకు." అని తిరిగి జవాబైనా వినకుండా తలొంచుకొని వెళ్లిపోయాడు విశ్వం. వచ్చిందే చాలని మంచాలాల్ అందమైన తన రూప చిత్రాన్ని భద్రపర్చుకొన్నాడు...

విశ్వానికి స్నేహితుడు విజ్ఞాని. అసలు పేరేమో ఎవరికీ తెలియదు కాని, విజ్ఞానిగానే ప్రచారంలో ఉన్నాడు. అతనికి ఈ సంగతంతా తెల్సింది. నవ్వి, విశ్వంవీపు చరిచి "వెర్రివాడవోయ్ మిత్రమా!" అన్నాడు. బాధలోవున్న విశ్వానికతనిమాట లేం అర్థంకాలేదు. "చూడు నా తమాషా!" అంటూ విజ్ఞాని విశ్వం వ్రాసిన చిత్రాలలో ధనలక్ష్మి వర్ణచిత్రం ఒకటి చేతబట్టుకొని బయల్దేరాడు...

సేఠ్ మంచాలాల్ జీ ఉదయమే ఇంటినుండి బజారుకని బయల్దేర బోతుండగా విజ్ఞాని ఎదురయ్యాడు

"నమస్కారం సేఠ్ జీ" అన్నాడు.

"ఎవరది?"

"దయచేసి ఇది చూడాలని నా ప్రార్థన" అంటూ చేతిలోని ధనలక్ష్మి పటాన్ని అందించాడు.

మంచాలాల్ అది పుచ్చుకొని పరీక్షిస్తుండగా,

"నేనొక బీద చిత్రకారుణ్ణి. తమరు గొప్ప కళాపోషకులని తెలిసి తమ దర్శనం కోసం వచ్చాను. నాదారిద్ర్యం మీ దర్శనంతోనే తొలగిపోయింది" అని బాతాఖానీ ప్రారంభించాడు విజ్ఞాని.


"ఏమంటా వింతకీ?" అని అడిగాడు మంచాలాల్.

"ధనలక్ష్మిని మీ యింట్లో అలంకరించుకొని ఒక వెయ్యి రూపాయలిప్పించండి!"

"ఆఁ! ఈ బొమ్మకి వెయ్యా? పిచ్చాడిలా వున్నావే భాయ్!" అన్నాడాశ్చర్యంతో సేఠ్.

"అదేమిటండీ—. మీకు లక్ష్మి అక్కర్లేదా? అయితే ఇచ్చెయ్యండి. తీసుకుపోతాను" అని చేయిచాపాడు విజ్ఞాని. మంచాలాల్ బుర్ర గిర్రున తిరిగినట్లయింది.

వాళ్లు సహజంగా సనాతనులు, భక్తిపరులు కనుక, లక్ష్మిని చేజార్చుకోవడమంటే సేఠ్ దృష్టిలో పెద్ద అపశకునం; అరిష్టదాయకం! విజ్ఞాని తన చేతుల్లో ధనలక్ష్మిని ఉంచాడు. చాల మంచి శకునం అది. కాని, లక్ష్మినితాను తన చేతుల్తో ఇంకొకరికి ఇచ్చివేయడం... గొప్ప నష్టాన్ని కల్గిస్తుందని లోలోన బాధపడసాగాడు సేఠ్ జీ!



సేఠ్ గారు ఆఫీసునుండి షికారు బయల్దేరబోతూవుండగా నిన్నటి యువకుడే మళ్లీ వచ్చాడు.

"అబ్బాయ్! నీవు అలా తొందరపడి మాట్లాడితే లాభమేమిటి చెప్పు?" అంటూ వీపు నిమురనారంభించాడు. అది పసిగట్టిన విజ్ఞాని బిర్రబిగియసాగాడు... లక్ష్మినిచ్చి వేయమంటాడు విజ్ఞాని. ధర బేరమాడ్తాడు సేఠ్. ఇలా చాలాసేపు వాళ్లిద్దరిమధ్యా మాటలు నడిచాయి! చివరికి ఏడువందల యాభై రూపాయిలు ఉన్నరంటూ విజ్ఞాని ఒడిలోపోసి ధనలక్ష్మిబొమ్మని ఇంట్లో, ఇనుపపెట్టిలో దాచుకోవలసివచ్చింది— పాపం, సేఠ్ గార్కి!

గంతు లేసుకొంటూ వెళ్లి విజ్ఞాని విశ్వాన్ని కలుసుకొన్నాడు.

# ★ తైత్తిరీయ బ్రహ్మచర్యం ★

తిత్తిర అంటే తీతువపిట్ట అని అర్థం. ఈపక్షి రాత్రిళ్లప్పుడు కీచు కంఠంతో చంటిపిల్లలు ఏడ్చినట్లు కూస్తూవుంటుంది. ఆ కూసినప్పుడల్లా పిల్లల తల్లులు "రేపల్లెవాడలో గోపాలకృష్ణ; నీ గోళ్లు లాగ; నీ నాళ్లు నొక్క" అని తిడుతూ వుంటారు. ఆ పక్షికూత పసిపిల్లలకు ఏదో చెఱుపు చేస్తుందని మన తెలుగుదేశంలో ఒక విశ్వాసంవుంది. ఈ విశ్వాసానికి కారణంగా ఈ కథ చెబుతారు. కంసుడు చాల ఘాతకుడు, దేవకీదేవికిపుట్టిన పిల్లలను వరుసగా చంపడమేగాక, శ్రీ కృష్ణదేవుడుపుట్టి సుఖంగా ఇంకోచోట పెరుగుతున్నట్లు తెలిసింతర్వాత, దేశంలోని పసిపిల్లల నందరిని నిర్దాక్షిణ్యంగా చంపించాడు. ఆతర్వాత శ్రీకృష్ణుడు పెద్దవాడై, ఈ కంసుణ్ణి హతమార్చగా, వాడు పిల్లల మీద కసిదీరక, ఈ తీతువుపిట్టగా పుట్టి శిశుహృదయ భయదంగా అట్లా కూస్తూవుంటాడు:

గోవిందలూరి సాంబశివరావు

ఇట్టి విశ్వాసం మన దేశంలో ఇతర రాష్ట్రాలలో వున్నదో లేదో తెలియదుగాని తెలుగు దేశంలో మాత్రం వుంది. అయితే దీనికి కారణం ఏమిటో తెలియదు. మరి ఈ పక్షినిగూర్చి వున్న ఈ కథ ఒక్కటే బాగా ప్రచారంలోకి వచ్చిందిగాని, దీన్నిగూర్చి వున్న మంచి కథలు అంతగా ప్రచారంలోకి రాలేదు. ఉపనిషత్తులు వున్నాయా, వాటిల్లో తైత్తిరీయమని ఒక ఉపనిషత్తు వుంది అది గొప్ప ఉపనిషత్తుల్లో ఒకటి. ఈ తిత్తిరపక్షి మూలంగానే దానికి తైత్తిరీయమని పేరు వచ్చింది. ఆ రావటానికి గూడా ఒక కథ చెబుతారు. ఉపనిషత్తులను చెప్పిన ఋషులలో యాజ్ఞవల్క్యుడు అనే ఋషి చాలా గొప్పవాడు. ఈయన రాములవారి మామగారైన జనక మహారాజుకి గురువుగూడాను. ఇట్టి ఈయన తన చిన్నప్పుడు ఒక గురువు దగ్గర విద్య నేర్చుకుంటూ వుండగా ఆయనకు ఎందుకో ఈయన మీద కోపం వచ్చింది. వచ్చి నేను చెప్పిన చదువునంతా కక్కమన్నాడు. యాజ్ఞవల్క్యుడు గురువుగారి ఆజ్ఞమేరకు కక్కేశాడు. ఆ కక్కిన విద్యలో ఒక మహా ఉపనిషత్తువుంది. యాజ్ఞవల్క్యుడికి చాలా విచారంవేసింది. ఇంతలో అక్కడ చెట్లమీద వ్రాలి వున్న తీతువుపిట్టలువచ్చి, ఈకక్కిన విద్యనంతా తిని బ్రహ్మజ్ఞానాన్ని పొందినవై, ఆ తిన్న విద్యనంతా ఉపనిషత్తుగా పాడేశాయి. అట్లా పాడిన ఆ ఉపనిషత్తుకు తైత్తిరీయమని పేరువచ్చింది.

హిందువుల్లో ఇట్లా వున్నట్లే బౌద్ధుల్లో గూడా ఈ పక్షినిగూర్చి ఒక కథవుంది. దాన్ని తిత్తిర జాతకం అంటారు. దీని పేరు మీదుగా తైత్తిరీయబ్రహ్మచర్యం అనే దీక్షగూడా బౌద్ధులలో కలసి వుంది. ఆ తైత్తిరీయ బ్రహ్మచర్య ధర్మాన్ని సాక్షాత్తు బుద్ధభగవానులే ఒకరోజున తన శిష్యులకు బోధచేశాడు.

## ★ లక్ష్మీదేవి ★

అయిదువందలు స్నేహితునికి ఇచ్చి తాను రెండువందల యాభై తీసుకొన్నాడు.

"ఎక్కడిదిరా డబ్బు?" అన్నా డాశ్చర్యంగా విశ్వం. పగలబడి నవ్వుతూ విజ్ఞాని జరిగిన సంగతంతా మిత్రునికి వివరించి చెప్పాడు. "చూచావా నా తమాషా, కాదు, తడాఖా!" అన్నాడు. విశ్వం లోకంతీరుకు విస్మయమందాడు. అవసరానికి ఆదుకొన్న విజ్ఞానాన్ని ప్రేమతో కౌగలించుకొని, మురిసిపోయాడు...

★